కథానికోత్సవం

భవిష్యత్ మానవుడు

"రాజ్‌గోపాల్"

దగ్గు, జలుబు, ఆయాసం, కురుపులతో బాధ పడుతున్న నాలుగేళ్ళచంటిపిల్లాడికి-మృత్యు దేవతకి మధ్య చాలాకాలం నుంచి యుద్ధం జరుగుతూనే వుంది. కాళ్లు చేతులు శక్తిహీనము లయ్యేయ్. నిరాశామాత్రలు మాత్రం నెత్తురులేని ముఖంలో మెరుస్తున్నాయి. నేత్రాలుకూడా తమ అంత్య దశనే తెల్పు తున్నాయి.

రోజల్లా ఏడుస్తూండడమే. అంతులేని కోర్కెలు...అర్థంలేని ప్రశ్నలు. ఏడుస్తున్న కొడుకుని శశి ఎత్తుకొని... "ఎంతకాలం నన్నిలా ఏడిపిస్తావురా? చావనన్నా చావవే" అన్నది విసుగుతో! పిల్లాడి ఏడుపు ఆకాశాన్ని అంటుతోంది. పక్కమీదవున్న లలితుడు వెనక్కి తిరిగి చూసేసరికి విచారంతో కొడుకుని ఎత్తుకున్న శశి కంటపడింది. వెనుకటి తన కోపం ఏమైపోయిందో శవకే తెలియ లేదు. చిన్న చిన్న విషయాలకి లలితుడు భార్యతో దెబ్బలాడుతూ వుండేవాడు! అటువంటి లలితుడు కొడుకు విషయంలో భార్యలో వున్న ఓర్పుకి ఆశ్చర్యచకితుడై ఏమీ అనలేక పోగా కంట తడి పెట్టుకున్నాడు.

అతనిజీవితం చాలా విచిత్రమైంది. ఓడల్లో పేసిన సామాను చెకింగ్ చేయడమే అతని వుద్యోగం - గుమస్తా. ఓడలు వచ్చినప్పుడే తన జేబును నింపుకోవడానికి వీలు. ఇతర సమయాల్లో నింపుకొన్నది ఖర్చు పెట్టుకోవ డమే. సంపాదించినదంతా డాక్టరు బిల్లు భార్జీలకే అవుతోంది.

శశికి అన్ని వేళలందు కూడా పిల్లాడ్ని ఎత్తుకొని కూచోడంతోటే సరిపోతోంది. ఆకాశాన్నంటే ఏడుపు. లలితుడికి నిద్రా భంగం అవుతుందేమో అన్న భయం. అన్ని వేళలందు ఒకటే ఏడుపు! నిద్రపోయి ఎన్నాళ్లయిందో ఆమెకే తెలియదు. చెవులున్నీ తుప్పు పట్టేయి పిల్లాడి ఏడుపుతో. కళ్లు కాయలు కాసేయి నీద్రలేక.

లలితుడు తన నిరాశా జీవితాన్ని గురించి ఆలోచించడు. తన దినచర్య గురించి ఆలోచించడు. వేదాంతం అల్లాంటివి అసలే తర్కించడు. "కొడుకుని వుంకో ప్రదేశం లోకి తీసుకు వెళ్తేనేగాని ఆరోగ్యం బాగు పడదు." అన్న డాక్టరు మాటలు గురించే అతడు ఎక్కువ ఆలోచిస్తాడు. యింకా అతడు ఆలోచిస్తాడు 'ఎక్కడికి తీసుకు వెళ్లడమా? ఎట్లా తీసుకు వెళ్ళడం' అని - ఆలోచిస్తూండగానే మధ్య మధ్య.....—

"చాలా మంచివాడివి కావూ? చెప్పిన మాట వింటావు కదూ? ఏడ్వకమ్మా! ఏడవకు లేచే నీకు కొత్తమోటారు కొంటాగా; అందులో కూచుని బుర్ మందువు గాని! నువ్వే కారు నడుపుదువు గాని— "అంటున్న తల్లి మాటలకి అడ్డుగా "నన్నెందుకు కొట్టేవు?" అన్న కొడుకు బలువిసవుతూ అడిగేడు.

శశిమళ్లీ తన కొడుకుని వడిలోకి తీసుకుని "కారులో కూచుని...'వూం!'...'పాంపై!' అందువుగానే" అని తల్లి చెప్పతుంటే తల్లిని తన్ని చెనక్కితోసేసి మళ్లీ "నన్నెందుకు కొట్టేవు?" అని అరుస్తూండడం లలితుడు కళ్లారా చూస్తుంటే వాడు.

లలితుడు లాంతరు పుచ్చుకొని ఆ విచార మోహాన్ని...నిద్రకై ఎదురుచూసే నేత్రాల్ని కాంతిలో చూసేవాడు. తన అసమర్థతకు తన్ను తనే తిట్టుకు సేవాడు. వెంటనే వెనక్కి తిరిగేవాడు అసమర్థ జీవితాన్ని తిట్టుకుంటూ. అంతులేని ఆలోచనలు అతన్ని వెన్నాడుతూనే వుండేవి. అతడు అనుకుంటూవుండేవాడు, 'ఆమెని పెళ్లి చేసుకొని అన్యాయంచేస్తున్నానా' అని. మళ్లీ అతనూ అనుకుంటూ వుండేవాడు.—"అన్యాయం చెయ్యటల్లేదు. ఇక పోతే కూడా చెయ్యకూడదు. ఆమెసౌఖ్య మేనాసౌఖ్యం. ఆమెను ఆనందపరచాలి." అనుకుంటుండగానే— "నన్నెందుకు కొట్టేవు?" అన్న కొడుకు మాటలువినబడుతూండేవి. అతనికి తలకాయ పగలకొట్టినంత పనయ్యేది. మనస్సు స్థిర పరచుకోడానికి వీధులోని వెళ్లిపోయేవాడు. అతడు యెంతదూరం వెళ్లినా కొడుకు యేడుపు తనని తరుముతూనే వుండేది.

మొదట లలితుడు బావగారిమీద ఆధారపడివున్నాడు. చిన్నతనంలోనే స్కూలు మానేస్తూ అల్లరి చిల్లరగా స్నేహితులతో తిరుగుతూవుండేవాడు. ఊళ్ళో యెటు చూసినా అప్పులే. ఇంక బావకుకోపం వచ్చి లలితుడిని వుద్యోగంలో చేర్పించేడు. ఉద్యోగంచేసి అప్పులు తీర్చనేడు. 'పెళ్లి చేసుకోమంటే' మాత్రం మంచి పట్టుదలగా వుండేవాడు. 'చచ్చినా పెళ్లి చేసుకోను' అనేవాడు. పెళ్లి చేసుకొని బావకు నేది యేమిటి అనేవాడు స్నేహితులతో. చాలా కాలం ఈ పట్టుదలతోనే గడిపేసేడు. స్నేహితులు కూడా అనుకున్నారు 'లలితుడు పెళ్లి చేసుకోడని. కాని అనుకోనట్టుగా అతనిలో మార్పు వచ్చింది! అదేపెళ్లి! ఒక్కసారి 'పెళ్లి.....భార్య పిల్లలు...ఒక ఇల్లు'యిన్నీ అతని కళ్లకు చూడ ముచ్చట అనిపించేయ్. ఆ ముచ్చటతోనే అతడుశశిని పెళ్లి చేసుకున్నాడు. ఇల్లా గడచిన రోజుల్ని వూహాగానం చేసుకుంటుండగా "నన్నెందుకు కొట్టేవ్?" అన్న కొడుకు మారాము అతన్ని మరింత ఉద్రేక పరచింది.

యిప్పుడు 'కొడుకులోని మార్పుకోసం వుంకో ప్రదేశానికి విశ్రాంతిగా వుండేటట్లు [illegible] తీసుకుపోవాలి' అన్న [illegible] కొరక్కుండా పోయింది. [illegible] ఆలోచించడం మొదలెట్టేడు. [illegible] కావాలి. యిప్పటికిశశిని [illegible] యింక ఒక [illegible] మాత్రం [illegible] యిస్తాయి. [illegible] ఎంతకాలం [illegible]. వచ్చినా [illegible] ఏమి కాలుతుంది?— ఆలోచిస్తూనే పక్కమీద వాలేడులలితుడు. కళ్లు మూసేడు. వెంటనే స్వరం ఆకాశాన్నంటేట్టుగా కొడుకు మొదలెట్టేడు. కల్గిన పరాభవానికి శశి చాలా విచారించింది. వెంటనే లలితుడు మూసిన కళ్లు రెండూ తెరచి లేచేడు. శశి యిదివూని "మళ్లీ మొదలెట్టేవ్? పడుకొన్న వాళ్ళని లేపడానికి" అంటూనే ఒక చరుపు వేసింది.

లలితుడు యిప్పుడుమాత్రం చాలా వ్యస్థ చెంది "ఓ! యెందుకు వాడిని కొడతావు"?" అన్నాడు.

"లేదు, అసలు వాడిని నే నెప్పుడూ కొట్టనే కొట్టలేదు."అన్నదియింకా "ఎవరో దొంగ లొచ్చినట్లు ..... రాత్రల్లా పారా కాస్తూ ... వూళ్లో వాళ్ళ నందర్నీ వుండుండి ఒక్కొక్కసారి లేపుతూ వుంటాడు."

"దీనికంతా వాడి నాశోగ్యమే కారణం అంటూ కొడుకుని తిట్టడానికి చేతులు చాచేడు. కాని అతడ మాత్రం యిష్టపడలేదు. "నువ్వు! నువు అసలే నిద్రపోవటల్లేదు... నన్ను రమ్మన్నావా? "అన్నాడు.

"సాబ్బే! రావద్దు... ఇదిగో నేపడుకుంటున్నా నన్ను లేపకండి "అన్నది.

కాని ఆమెమాత్రం ఏకోశాన్ని నిద్రఎరుగదు. ఇప్పుడు కొడుకు బాలూ కొత్తకోర్కె కోరడం మొదలెట్టేడు— "నువ్వు కింద ఎందుకు పడుకున్నావ్? యిల్లా వచ్చి పడుకో అంటాడు.

తల్లి తప్పకుండా కొడుకు ఆజ్ఞాపించ కలసిన ప్రదేశంలో వుండ వలసిందే! తల్లి బతిమాలుతూ...కాళ్లుపిసుకుతూ...—"బాబూ నన్ను కింద పడుకో నివ్వవూ? కింద పడుకుంటా వూరుకుంటావు కదూ..."అని పూర్తి చేయక ముందే—

ఆకాశాన్నంటే కేక వేస్తూ... "నువ్వు కింద పడుకోవ డానికి వీలులేదు. నాదగ్గర పడుకో వలసిందే "అన్నాడు.

తల్లి కొంగుపట్టుకొని యింకా గట్టిగా యేడ్వడం నేర్చేడు.

శశి తనకొంగు విదల్చుకుని "నువ్వు ఎందుకు చావవురా? చస్తే ఎంతో సుఖం" అన్నది విసుగుదలతో.

"నిజం! ఏమంటున్నావ్?" అన్నాడు అన్నమాటల్నే లోపల సమ్లుతూ.

శశికళ్లు నీళ్ళతో నిండేయ్. "ఏం చెప్పనా? వాడు బతకడానికి ఆశలు లేవని మీరు. యింకా తెలుసుకోలేదుకాబట్టి. వాడు బాధపడుతున్నాడు. మనల్ని బాధ పెడుతున్నాడు. మనయెముకలు పెలికలు తిరిగేంత వరకూ మనల్ని పీడిస్తూనే వుంటాడు. అప్పుడుగాని మనమంతా ఈ లోకాన్ని వదిలి పెట్టలేం— అప్పుడే విశ్రాంతి."

శశి వెనక్కి తిరిగి లలితుడికళ్లు కొంగుతో తుడిచింది. యింకా ఏవో పెదాలు కదప బోతోంది. యింతలోనే—" నేను అమ్మదగ్గరికి వెళ్తాను." అంటూ ఏడ్వడం మొదలెట్టేడు చేతులు చాస్తూ.

"మనం బాలూని వుంకో ప్రదేశానికి తీసుకు వెళ్తేనే కాని వాడి ఆరోగ్యం బాగు పడదు అన్నాడు డాక్టరు. ఎట్లా తీసుకు వెళ్తాం?" అనగల్గేను భార్యతో.

శశి ఏమీ కూడా సమాధానం చెప్పలేక పోయింది. భర్త చంకలోంచి పిల్లాడ్ని తీసుకుని గట్టిగా మంచంమీద పడుకో బెడుతూ "పోరుసూయ్ వుంకోసారి నోరెత్తేవంటే చాలు వీధిలో గిరగుడు వేసా "అని పిల్లాడి పక్కలో వాల్తూ, భర్తతో— "ఎందుకు విగాను పడుకోరు? యిల్లా పెలకువగా వుండడం మళ్లా [illegible] తలెత్తకుండా ఆఫీసులో పనిచేస్తారే... ...త్రిశంకుడా తెరచిన కళ్ళు మూయకుండా పెలకువగా వుంటే యింకకన్నా పనిస్తారా? వాడుల విని పడుకోండి "అన్నది కొడుకుని బుజ్జగిస్తూ.

లలితుడు పక్కమీద్దకు వెళ్ళి పడుకొని లలితుడు ఏరోజూ కూడా నిశ్చయం చేసు కోలేదు. వీటి గురించి తను మొదటే ఆలోచించు కున్నాడు. పెళ్లిఅంటే అతనికి మొదటినుంచీ కూడా విరక్తే! అందులోని లోతు పెళ్లికాక ముందే తెల్సుకున్నాడు...కాని వింతగా పెళ్లి చేసుకున్నాడు... మరి అనుభవించక తప్పతుందా?

శశికను బొమల్లోంచి...దవడల్లోంచిదొమ్ము కలు తొంగిచూస్తున్నాయి. యిరవై యేళ్ళ యుక్త వయస్సుతో పాలుకారే ఆ మీయవ్వన దేహం ఎనభైయేళ్ల ముదుసలి దేహాన్ని మించి వుంది. కొడుకువున్న కొలదీ మృత్యుదేవత మహల్లోకి దారితీస్తున్నాడు.

మరునాడు డాక్టరు యింటికి వచ్చేడు. గుమ్మందగ్గర నుంచి నే గట్టిగా "యింకా నువ్వువూరు మారలేదు— ఈ ప్రదేశం మారు లేనేగాని కొడుకు జబ్బు నివారణ అవ్వదని నీకెంత చెప్పినా తెలియకుండా వుంది! యింతకీ కొడుకు బతికి బాగుండడం యిష్టంలేదు కావల్సు" అన్నాడు.

డాక్టరు వెళ్లిపోయిన తర్వాత కూడా అతని మాటలు ప్రతిధ్వనిస్తూనే వున్నాయ్. అట్లా మాటలు ప్రతిధ్వనిస్తున్న సమయంలోనే 'ఏదో విధంగా డబ్బు సంపాదించాలి' నిశ్చయంగా అనుకున్నాడు లలితుడు. అతడు అనుకున్న మాటలు అతనికి ధైర్యాన్నే యిచ్చేయి.

ఇంక అతని జీవితానికి విశ్రాంతి ఎప్పుడు? నిరాశా హృదయంతో అలసిపోయి రాత్రి ఆఫీసునుంచి యిల్లు చేరుకున్నాడు. కొడుకు యేడుపులు ఆకాశాన్నంటు తున్నాయ్, తల్లిని ఏ వేవో వింత ప్రశ్నలు కోర్కెలు కోరుతున్నాడు. ఆమెని యింటిపని కూడా చేసుకోనివ్వడు... యెక్కడికీ వెళ్ళనివ్వడు?

"బాబూ! నేను వంటచేసుకోవద్దూ..... బువ్వ వండెద్దూ..... నన్ను వెళ్ళనివ్వవూ? అంటూ బతిమాలుతోంది కొడుకుని.

"పోనీలే! నువ్వు వాడిదగ్గరే కూచో. నువ్వుమాత్రం యిప్పుడు ఏమివంట చేస్తావ్? నేను బజారునుంచి కారియర్ అన్నం తెస్తాలే" అన్నాడు లోపలికి ప్రవేశిస్తూనే.

"బురదలో కాళ్లీడ్చుకుంటూ...వానలో తడుసుకొని యిప్పుడే వచ్చేరు. మళ్లీ బజారు వెళ్తారా? యింకానయం వాడికి బజారుభోజనంకూడా పెట్టి పొడు చెయ్యక్కర్లేదు! మీరుమాత్రం వెళ్ళకండి" అన్నది.

"ఆ! ఒక్కరోజు తింటేమాత్రం యేమిటి? ఫర్వాలేదు. నీకుమాత్రం విశ్రాంతి వుండాలా అన్నాడు భార్యతో.

"వద్దు, వద్దు. నేను వంట చెయ్యడానికి వెళ్తున్నాను. మీరు వర్షంలోమాత్రం వృథా తడవకండి....శ్రమపడకండి" అంటూ యేడ్చే కొడుకుని విదలించుకొని శశి వెళ్లిపోయింది.

లలితుడు అన్ని వేళలందు కొడుకుగురించే ఆలోచిస్తున్నాడు. "శిశువు భవిష్యత్తు మానవుడు! వాడికి అడిగే అధికారంవుంది. వాడు ఎటువంటి కోర్కెలైనా కోరవచ్చు. వాడి కోసం త్యాగం చెయ్యడమే తలిదండ్రులవిధి! అనుకున్నాడు.

మరునాడు డాక్టరు వచ్చేడు. ఈ వేళ మాత్రం వచ్చినా, వెనుకటిమాదిరిగా డాక్టరు లేడు. కుర్చీమీదకూర్చుని, కుర్రాడి ఆరోగ్యం పరీక్షిస్తూ కుర్రాడ్ని ఆరోగ్యవంతునిగా తీసుకురావడానికి చాలా ఆలస్యం పడుతుంది. కుర్రాడిమీద ఆశకూడాలేదు' అంటూ ఎదేదో చెప్పేడు. యింకా అతను వెళ్తూ...వెళ్తూ జట్కాలో కూచుని" సుఖం కోసం కర్తవ్యాన్ని వదలినవారిని జైలుకి పంపడం న్యాయంకదూ" అన్నాడు.

లలితుడు రోజూ ఆఫీసుకి వెళ్తూవస్తున్నా డన్నమాటేగాని అతనిలో మాత్రం చైతన్యం కల్గింది. ఎవరికి తెలుసును ఆరహస్యం?—అతనికి తెలియదు అతనిలో కల్గిన మార్పుకి కారణం.

పిల్లాడు కొద్దిగా ఆరోగ్యవంతు డౌతున్నాడు.....కొద్దిగా తేరుకుంటున్నాడు. లలితుడు వరండాలో కుర్చీ వేసుకొని పిల్లాడి ఆటలుచూసి సంతోషిస్తున్నాడు. శశి కుర్చీకి వెనకనుంచి సంతోషంతో "ఏనాటికైనా పిల్లాడు యిల్లా తయారౌతాడని అనుకున్నామా?" మళ్లీ రహస్యంగా అతనిచెవులకి పెదాల్ని ఆనిస్తూ "నిన్న పిల్లాడ్ని ఎత్తుకొనే టప్పటికి నా జబ్బలు పడిపోయాయి" అన్నది. లలితుడు ఒక్క చిరునవ్వు వదలేడు.

వున్నట్టుండి శశి ఒక్కసారి గట్టిగా అరవడం మొదలెట్టింది" బాలూ! వాడిని వెళ్ళి పోనివ్వరా !.....వాడ్ని పరిగా వుండనివ్వవు" అని బాలు తనస్నేహితుని వెనకాల కూచుని నవ్వుతూ స్నేహితుని తిలను నేలకు కొడుకున్నాడు. లలితుడు వాళ్ళని విడతీయడానికి లేచేడు. స్నేహుని తిలనుండి మట్టి వున్నప్పటికీ...కళ్లలోకు మట్టి పడ్డప్పటికి ఎక్కడా కోపం, యేడ్చుకోవు. విచారాన్ని వదిలుతూ తియ్యటిమాటల్తో "మామయ్యా, చూడు...వీడ్ని నేను ఎట్లా వీవుమీద ఎక్కించుకోను" అన్నాడు. లలితుడు హృదయం గాయపడింది. చిన్నచిన్న వుంగరాల మధ్య మెరిసే యినుక...చిన్నకళ్లు నవ్వుని వదజల్లుతూనే వున్నాయ్. తనకొడుకుమాత్రం కోపంగా యింకా తన స్నేహితుని తన్నడానికి ప్రయత్నిస్తున్నాడు. లలితుడు కొడుకు చెవుపట్టుకొని "ఎందుకురా అతనిమెడ విరక్కొడతావు? ఇంకనువ్వీ దెబ్బలాటల్ని మానవా?" అన్నాడు కసురుతూ.

బాలూమాత్రం ఏమీ చేయలేక పోయేడు. తనకు చేతనైనంత వరకూ తన ఎర్రటి ముఖంలో కోపాన్ని చూపెట్టడంతప్ప.అతని స్నేహితుడు వంట సేవచ్చి "లేదుమామయ్యా! మేమే.....గుర్రాలాట ఆడుకుంటున్నాం. నాకు దెబ్బతగల్లేదులే..." అన్నాడు.

బాలూ వున్నంట్టుండి తన స్నేహితుడైన తునూని ఒక్కసారిగిల్లి పారిపోయేడు. తునూ యేడ్చు. శశితునూని ఎత్తుకొని బాలూని కొట్టింది. లలితుడు మాత్రం కూర్చున్న ప్రదేశం లోంచి కదల్లేదు. కొంతసేపటికి కళ్లు తుడుచుకుంటూతునూ మామయ్య దగ్గరికివచ్చి "మామయ్యా! బాలు నన్ను కొడుతున్నాడు. రేపటినుంచీ ఆడుకోడానికి మీయింటికి రానులే" అన్నాడు. లలితుడు మాట్లాడ లేక పోయేడు.

లలితుడు తన కొడుక్కి ఆకురాలు నేర్పుతున్నాడు. ఎన్నిరోజులముట్టి చెప్పినా బాలూ వ్రాయలేక పోతున్నాడు. యింక లలితుడి ప్రాణంవిసిగి పోయింది బాలూ విషయంలో. ఇంతలో తునూవచ్చి లలితుడిపక్కగానే కూచున్నాడు, లలితుడు తునూకిపలక, బలపం యిచ్చి 'అ' 'ఆ' లు, వ్రాయగలవా అన్నాడు. తునూకి అది చాలావింతగాతోచి 'ఆ! వ్రాయగలను' అన్నాడు. పెద్దమాటలు కూడా మీరు చెప్పితే వ్రాయగలను- నేను. "బోధోదయ" చదవగల" అన్నాడు. లలితుడు ఆశ్చర్యచకితుడై నువ్వు "బోధోదయ" చదవ గలవా?" అన్నాడు వుత్సాహంతో.

"నేను నా మొదటి పుస్తకం పూర్తి చేసేను, నేను 'అ' 'ఆ' ! వ్రాసి చూపించనా?" అని వ్రాయబోతుంటే బాలూ తన పలక లాక్కొని యివ్వనని పేచీపెట్టేడు.

తునూ బతిమాలేడు. బాలూ మాత్రం పలకయివ్వలేదు.

అకస్మాత్తుగా లలితుడు గట్టిగా, "పోనిలే- నువ్వేమి వ్రాయనక్కరలేదు. వాడి పారాలు పాడు చెయ్యకు. నువ్వు వెళ్లిపో యింటికి అన్నాడు. లలితుని నోటినుండి వచ్చిన వాక్యాలు తునూనిభయ భ్రాంతుని చేసేయ్. చిన్నబోయిన మనస్సుతో మేడ దిగేడు తునూ.

లలితుడు తునూ వెళ్ళిపోగానే కూచోలేక పోయేడు. పక్కగదిలోకి రాగానే "తహసిల్దార్"... కలెక్టరు చదువంతా యీ వేళే చెబుతున్నట్టున్నారే" అన్నాది శశి.

"ఆ! అంతే" అన్నాడు అదో మాదిరిగా.

రెండు రోజులనుంచి తునూ బాలూ ఇంటికి రావడంలేదు. లలితుడు మనస్సు నీరసించింది. యేదో పెద్ద తప్పు చేసినవాడిలా గాయపడిన మనస్సు బాధ పడుతోంది. బాలూను తండ్రీ కలిసి తునూ యింటికి వెళ్లి దేరేరు కాని పనం దూరంలోనే వెనక్కి తిరిగి వచ్చేసేరు.

మర్నాడు తునూ ఆదారినుంచే వెడుతున్నాడు. గేటు దగ్గరనుంచి చూసి 'తునూ' అన్నాడు లలితుడు. మరీ భయపడి తునూ పరిగెత్తడానికి ప్రయత్నం చేస్తూన్నాడు. వెంటనే "తునూ! బాలుతో ఆడుకోవడానికి రావటల్లేదే" అన్నాడు లలితుడు.

తునూ ధైర్యం తెచ్చుకొని "మీరు కోప్పడ్డారు కదా మామయ్యగారూ" అన్నాడు.

ఎగుకో కాని లలితుడి కళ్లు తడిసేయి. వెంటనే లలితుడు తునూను ఎత్తుకొని ముద్దు పెట్టుకుంటూ "లేదు తండ్రీ ఎందు కోప్పడతాను" అన్నాడు.

లలితుడి హృదయబాధ తీరింది. అతని చేతి సంకెళ్లు తీసి వేసినట్లయింది. "నేను ఇంక వెళ్లాను. మీరు ఆడుకోండి" అన్నాడు.

చిన్న చొక్కాలు పరుగుల్లో దూరమయేయ్, లలితుడు మునుపటికంటె స్వేచ్ఛగా షికారు వెళ్లేడు. నిర్మలహృదయంతో యిల్లు చేరగానే పక్కగదిలో "వాడికి రెండెంగుళ్ళ రెండు ఇవ్వకు. వాళ్ళ ఇంట్లో తినలేదూ? ఆశే. యివ్వకు" అన్న బాలూమాటలు అతన్ని ఆ వేదన పరచేయ్.

లలితుడు చాల సిగ్గుపడి - బాధ పడ్డాడు. తన కొడుకులో వృద్ధి పొందుతున్న యీర్ష్యకు తాను చాలా వ్యథ చెందేడు పక్క గదిలోకి వెళ్ళగానే "పాపాయి కాదురా! వాడ్ని రెండు తినని... నువ్వు రెండు తిను" అని నీతి నేర్పుతోంది తల్లి. యింతిలో తియ్యటి మాటల్తో— "అత్తయ్యా! నాకు ఒంట్లో బాగుండటం లేదు. వద్దు బాబూ నేను రెండూతినను. యీ ఒక్కటి చాలులే" అన్నతునూమాటలు వినపడ్డాయి.

"ఇదిగో తీసుకో ఒక్కటి" అంటూ వుంకోటి యిచ్చిందికాని బాలూమనస్సు తృప్తి చెందలేదు." వాడికి ఒక్కటి కూడా యివ్వకూడదు. యిచ్చేవంటే దెబ్బకిలాక్కుంటా వాడిచేతుల్లోంచి" అన్నాడు యీర్ష్యగా.

"పరే లాక్కోచూస్తా. మూడున్నాయి చాలవే. ఏఅంతి యీర్ష్యతో చచ్చిపోతున్నావ్?" అని కసలేసింది బాలూని.

"వాడు మనయింట్లో ఎందుకు తినాలి. చెప్పవే- మొన్న నాన్నగారూ రావద్దు పొమ్మన్నారుగా" అన్నాడు బాలు.

"వస్తాడు...అలవాటు బుద్ధి పుట్టినప్పుడల్లా యిక్కడికి వస్తాడు. తిప్పేమిటి?" అన్నమాటల్ని లలితుడు నమ్మలేదు. బాలూ అన్న మాటలు లలితుడు సహించలేక పోయేడు. పక్కగది నుమ్మం దగ్గరకి వెళ్లి మాట్లాడకుండా నుంచున్నాడు. శశిపుంజో లడ్డూ తునూకిచ్చి తినమన్నది. "అత్తయ్యా నేను తినలేను నా ఒంట్లో బాగుండట ల్లేదుగా నేను తినను..." అని చెప్పకముందే బాలుతునూ చెయ్యాగట్టిగా తిప్పి లడ్డూలాక్కుని పోనీలే నేను వెళ్లిపోతున్నా...వాడ్నేమను తిన అన్నాడు చిమత్కారంగా.

తునూ చెప్పరాని బాధతో ఏడ్వడం మొదలెట్టేడు. శశి కోపంతో ఒక దరుపు బాలూపీవుమీద వేసింది. మాట్లాడకుండా లలితుడు గదిలో చేరుకున్నాడు.

శశివచ్చి "పాపం! వాళ్ళతునూకి ఒంట్లో బాగుండటల్లేదుట" అన్నది.

చీకటిలోంచి వెల్తురులోకి లలితుడు ప్రవేశిస్తూ "ఎవరూ? తునూకా" అన్నాడు.

"ఇంతముంచి ప్రదేశానికి వచ్చినాగాని అతనికి ఆరోగ్యం చేకూరటల్లేదుట. రోజు రోజుకీ దిగజారిపోతున్నాడు."

లలితుడి హృదయం అదోమాదిరిగా మారిపోయింది. వెనక్కి తిరిగేటప్పటికి శశివెళ్లిపోతోంది "శశీ యిల్లారా" అన్నాడు.

కొంతసేపు వారిద్దరి మధ్య నిశ్శబ్దత రాజ్యమేలింది. "ఏమున్నా వుంటేచెప్పండి నేను పని చూసుకోవాలి పోవాలి "అన్నది శశి.

లలితుడు శశివైపు తిరిగి "మన బాలూ ఆరోగ్యం బాగు పడింది కదూ శశీ "అన్నాడు.

"ఆ బాగుపడింది. అదే కావలసింది."

"అయితే నువ్వు చాలా సంతోషంతో వున్నావు కదూ."

"ఏమున్నా చెప్పేదానికి తలా తోకా వుందా! ఎవరన్నా యిలాంటి ప్రశ్న వేస్తారా? నేను సంతోషించేదాన్ని మీరు సంతోషించని వారా?"

"అవును" అన్నాడు.

శశి మళ్ళీ వెళ్ళి పోతోంది. లలితుడు ఆమె కొంగు పట్టుకొని ఆమెని ఆపుతూ "మన వాడు పెద్దవాడౌతాడు. యింటి యజమాని అవుతాడు కదూ."

అతని స్వరం ఆమెకు వింతగా తోచి "ఏమిటీ మీరు మాట్లా డేది?" అన్నది.

"నేను చెప్పేది విను. మనవాడు భవిష్యత్తుకి మూలపురుషుడు. వంశ పారంపర్యగా వీడి పుత్రులు...మనుమలు... అంతా ఈ భూమి మీద అనుభవించి ఆనందిస్తారు. అందుకనే ఈత్యాగం...ఈకష్టపడడం కూడాను."

"చాలెంజీ! మీరెప్పుడూ యిల్లాగే మాట్లాడుతారు. అని తనకొంగు విదల్చుకొని వెళ్లిపోయింది.

యిల్లానే రోజులు గడుస్తున్నాయి. ఒక రోజు అర్ధరాత్రి ఏవోకోకన్నాలు వినిపించగా శశి లేచింది. లలితుడ్ని కూడా లేపి "మీరు విన్నారా?" అడిగింది.

"ఆ; విన్నాను" అన్నాడు.

"ఆ కోకన్నాలు తునూ ఇంట్లోనుంచి వస్తున్నాయి" అంది వణుకుతూ.

"ఆ! అల్లాగేవున్నాయి" అన్నాడు భయంతో.

"నిన్న చాలా ఖంగారుగా వుంది. బహుశా....." అంటూ కన్నీళ్లు తార్చింది, లలితుడు లేచి కిటికీదగ్గరికివెళ్లి తునూఇంటికేసి తదృష్టులు సారించేడు. వున్నట్టుండి ఒక్కసారిగా "తునూ వచ్చేడు.... మనబాలూ ఆరోగ్యంనయమైంది. ఆశ్చర్యంకాదు శశి!" ఆమెలో ఒణుకు బయలు దేరింది. సమాధానం కూడా యివ్వలేకపోయింది.

గదిలో పచారీలుచేస్తూ "మనమెంతో త్యాగం చేశాం... ఎంతోకష్టపడ్డాం. మన అబ్బాయి తప్పకబతుకుతాడు. ఇల్లాంటివాళ్లు చాలామందిబతుకుతారు. కొట్టుకొనిచంపుకుని ప్రపంచాన్ని కలుషితం చేస్తారు. లేకపోతే మనశ్రమంతా వృథాకాదా? "గొంతుఅస్వాభావికంగా వున్నది.

మీకు పిచ్చెక్కిందా" అన్నది శశి.

"అవును" అంటూ గాజులతో గలగలలాడే శశిచెయ్యిగట్టిగా పట్టుకొని" నేనెల్లా డబ్బు తెచ్చానో... యీ ప్రదేశానికి వచ్చి యింతమార్పు కల్గడానికి జీవితంలో నే నెంత బాధపడ్డానో నా కేమన్నా తెలుసా?" అన్నాడు.

అతని భయంకరదృష్టిచూసి "ఏమిటి" అన్నది.

"దొంగతనం!..... అబద్ధం! ఓడలో సామాను అమ్మేసేను. భవిష్యత్ మానవుని పాకుల్లలుందు ఇది తప్పపనికాదు.

"అయితే యిప్పుడు ఏమౌతుంది" అన్నది భయంతో.

లలితుడు భయాన్ని వెనక్కి నెట్టుతూ "యిప్పుడు ఏమీఅవ్వదు. భయపడవలసిఅవసరంలేదు. కాని నా మనస్సుమాత్రం చిరకాలం వ్యథచెందుతూనే వుంటుంది..... చెప్పరానివ్యథ చెందుతూంది"

అతనిలోఏదో గొప్పవుత్సాహం కల్గింది. తలుపులు తెరచి వరండాలోకి ప్రవేశించేడు శీతలగాలులు వీస్తున్నాయి. అతనిప్రవర్తన అతనికి ఆశ్చర్యాన్ని గొల్పింది. ఇంతవ్యథ చెందవలసిన అవసరం లేదని అతనికే తెలిసింది.

విశాల ఆకాశంలో నక్షత్రాలు మెరుస్తున్నాయి. అవన్నీ అతన్నే చూస్తున్నట్లు అనిపిస్తున్నాయి. కింద తుషారధారిణి యుగయుగాలనుంచి అనేకసార్లు హతాశ చెందినేటికీ ఓర్పు పోగొట్టుకోలేదు.—

సుఖమైన క్షౌరమునకు

రాకా
షేవింగ్ సోప్
సుఖము బాగవచ్చును.
మంచి వాసన కలది.
బెంగాల్ కెమికల్
కలకత్తా : బొంబాయి : కాన్పూరు.
ఏజంట్లు :
ఎన్. దేశాయ్ గాండర్ అండ్ కో,
41, బందరు వీధి, మదరాసు.

అందానికి — మన్నికకు
గిరార్డ్ పెరిగా
1791 నుండి ప్రఖ్యాతి చెందిన గడియారము.
ఆథరైజ్డు డీలర్లు: చౌదరి అండ్ కో,
పార్కు రోడ్డు - విజయవాడ.

ఆయుర్వేదాచార్య
శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
సిద్ధమకరధ్వజ తులం 1-కి రు 60-0-0
పూర్ణచంద్రోదయం ,, ,, రు 20-0-0
పై ఔషధములకు బంగారు భాగము
విడిగా యివ్వబడును.
క్యోటలాగు ఉచితము.
ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము,
బ్రాడీపేట :: గుంటూరు.

రు. 100 బహుమానం
(గవర్నమెంటు రిజిస్టర్డు)
తెల్లవెంట్రుకలను అంత మొందించంది. రంగులు వాడకండి. మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి కల నొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రూ. 2-8-0 తో ఒక సీసా (మూడు ఒకసారి 6-8-0) కొనండి. మొచ్చు తెల్లబడితే 3-8-0 పెట్టె (మూడు ఒకసారి 9-0-0.) తలంతా తెల్లబడితే రు. 5-0-0 లది (మూడు ఒకసారి రు. 12) కొనండి. ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు. 100 బహుమానం. పూర్ణ విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.
Bharat Kalyan Aushadhalaya,
Post Bag No 6725, Calcutta. (A-P)

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
కృష్ణా, గుంటూరు జిల్లాలకు,
షా వ్రతాపమల్ అమోలక్‌చంద్ కంపెనీ,
విజయవాడ.

బహిష్టు ఏకారణముచే నిలిచిపోయినను 'రుతుప్రవర్తిని'తో చక్కబడును. ఇది గవర్నమెంటు రి